క్లుప్తంగా

హబీబుల్లా ఖాన్‌కు భరత్‌రామ్ పరామర్శ



హబీబుల్లాఖాన్‌ను పరామర్శిస్తున్న భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ హబీబుల్లాఖాన్ అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయనను మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ శుక్రవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అలాగే డాక్టర్లతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

రాజమహేంద్రవరం సిటీ: రాయలసీమలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆ జెడ్పీటీసీ ఎన్నికలను రద్దు చేసి, మళ్లీ కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో పోలీసులు, ఎన్నికల అధికారులు కుమ్మక్కై ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా చేశారన్నారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ఎన్నికల సీసీ ఫుటేజీలు, వెబ్ కాస్టింగ్‌ను బయట పెట్టాలన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న విజయ యేలేటి

రాజమహేంద్రవరం రూరల్: కవలగొయ్యి రోడ్డులోని ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చైర్ పర్సన్ విజయ యేలేటి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవిబాబు యేలేటి, సీఈవో మహశ్వి యేలేటి, ప్రిన్సిపాల్ శేషగిరిధర్, డీన్ హర్షిణి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా కుంభాభిషేకం



అమ్మవారికి అభిషేకం చేస్తున్న జ్యోతిర్మయి, సత్యనారాయణరెడ్డి

బిక్కవోలు: కొమరిపాలెం గ్రామంలోని కనక దుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలోని నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని సుమారు 30 వేల మంది భక్తులు గోదావరి జలాలను తీసుకువచ్చి, అమ్మవారికి అభిషేకం చేశారు. ముందుగా అమ్మవారికి మాజీ ఎంపీపీ కొవ్వూరి జ్యోతిర్మయి, సత్యనారాయణరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అభిషేకం ప్రారంభించారు. ఈ సందర్భంగా బలభద్రపురం గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటరెడ్డి, వెంకయ్యమ్మ దంపతులు, కొవ్వూరి సతీష్ రెడ్డి, శ్రీదేవి దంపతులు భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరి పాపారెడ్డి, మల్లిడి పెద్దిరెడ్డి, జామి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

సినిమాలు



శ్యామల	:	వార్-2
సూర్యమినీ	:	మహావతార్ నరసింహ,
సూర్యప్యాలెస్	:	వార్-2
స్వామి	:	కూలీ
అనుశ్రీ	:	కూలీ
శివజ్యోతి	:	కూలీ
రాజా	:	వార్-2
ఊర్వశి	:	కూలీ
మేనక	:	మహావతార్ నరసింహ
రంభ	:	వార్-2
అప్సర	:	వార్-2
అశోక	:	వార్-2
నామవరం		
వీఎస్ మహల్	:	కూలీ, వార్-2
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	కూలీ, వార్-2
కడియం		
వెంకటసూర్య	:	కూలీ, వార్-2



బొమ్మూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తదితరులు



వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, చిత్రంలో షర్మిలారెడ్డి

మువ్వన్నెల పండగ

- రెపరెపలాడిన జాతీయ జెండా
- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- మహనీయులకు నివాళి



నగరపాలక సంస్థలో జాతీయ పతాకాన్ని ఎగుర వేసి, వందనం చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి



జిల్లా కోర్టు ఆవరణలో మహనీయుల చిత్రపటాలకు నమస్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



కొంతమూరులో వైఎస్సార్‌సీపీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు విజయసారథి తదితరులు

రాజమహేంద్రవరం సిటీ/రాజమహేంద్రవరం రూరల్/కడియం/ సీటీఆర్ఐ/కంబాలచెరువు/ధవళేశ్వరం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. స్వాతంత్ర్య కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.

ఆశయాల సాధనకు కృషి: వేణు

స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన మహనీయుల ఆశయాల సాధనకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. బొమ్మూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయజెండాను ఆవిష్కరించి, గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగాడి సత్యప్రియ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల చక్రవర్తి, జిల్లా అధికార ప్రతినిధి పెయ్యల రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బొప్పన సుబ్బారావు, జిల్లా కార్యదర్శి యెనుముల త్యాగరాజు, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు చీకురుమిల్లి చిన్న, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ వెలుగుబంటి అచ్యుతరామ్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం : భరత్ రామ్

ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి స్ఫూర్తితో అడుగులు ముందుకు వేద్దామని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పిలుపు నిచ్చారు. వీఎల్ పురం మార్గాని ఎస్టేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు నడవాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఉభయ రాష్ట్రాల బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ సిటీ కమిటీ కార్యవర్గం, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

విద్వేషాలపై అప్రమత్తంగా ఉండాలి

కుల, మత విద్వేషాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పార్టీ ఏ మతాన్ని రెచ్చగొడుతుందో, ఎవరు కులాల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారో ప్రజలు గమనించాలని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల త్యాగాలను నిత్యం మననం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, పార్టీ నగర మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

- కంబాల చెరువులోని ఎమ్మెస్సార్ హైటెక్ బస్టాండ్ దగ్గర ఎమ్మెస్సార్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పురుషోత్తం బాబు, ఇస్మల్ రంగ, వాసు, రాష్ట్ర బీసీ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ 32వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బూడిద శరత్ కుమార్ పాల్గొన్నారు.
- ఎస్‌కేవీటీ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీవీ తిరుపాణ్యం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

నేటి తరానికి ఆదర్శనీయం

దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయులు చూపిన మార్గం నేటి తరానికి అనుసరణీయమని కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రశాంతి అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగి వేడుకలకు ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

- ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే వేడుకల్లో గోదావరి పుష్కరాల విశిష్టత, పారిశుధ్యంపై నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఆర్ఎంసీకి చెందిన 38 మంది ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.
- రుడా కార్యాలయంలో చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.
- కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. డీఆర్ఓ సీతారామమూర్తి, ఏఓ అలీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.
- కడియం మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. జేగురుపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, ఆ గ్రామ సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సంపద తయారీ కేంద్రం వద్ద మహాత్ముని విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీ ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వీరశివాజీ, పాలపర్తి పండు, పుట్టా బుజ్జి, బళ్ల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.
- కడియపులంకలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి పద్మావతి జాతీయ పతాకావిష్కరణ చేశారు.
- కడియం పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఏ.వెంకటేశ్వరరావు, కడియం మస్జిద్ ఏ కౌసర్ ఆవరణలో మసీదు అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. జమాతే ఇస్లామీ హింద్ కడియం శాఖ అధ్యక్షుడు మహమ్మద్ దాదా షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
- కడియం దేవీచౌక్ సెంటర్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు.
- కడియంలో షిర్డిసాయి విద్యానికేతన్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథులుగా పాఠశాల పూర్వ విద్యార్థి, ఐఐటీ అడ్వాన్స్‌డ్ 109వ ర్యాంకర్ కేవీడీ హర్ష, ఆదిత్య ఆయుర్వేద హాస్పటల్స్ వైద్యులు ఎస్.రఘురామ్ హాజరయ్యారు.
- దుళ్లలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాసరావు, ఎంపీటీసీ కట్టుంగ నాగరాజు, మాజీ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ (కొండయ్య మాస్టారు), వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

రాజమహేంద్రవరం రూరల్ మండలంలో స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్ని తాకాయి. కొంతమూరులో క్రీస్తు నిరీక్షణాలయం వద్ద వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రెవరెండ్ విజయసారథి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

- బొమ్మూరులోని ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణాసంస్థ (డైట్)లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్‌జేడీ రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఛాత్రోపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
- రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఏఎంసీ చైర్మన్ మార్నివాసుదేవ్, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, పరిపాలనాధికారి ఆకెళ్ల వరప్రసాద్, ఎంఈవో తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.
- కొంతమూరులో పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో 60 అడుగుల జాతీయ జెండా స్థూపాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ఆవిష్కరించారు.
- శాటిలైట్ సిటీలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.
- ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు కుడిపూడి పార్థసారథి జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం ఒక బాధ్యత

స్వాతంత్ర్యం అనేది కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదని, అది బాధ్యత కూడా అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. జిల్లా కోర్టులో జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు.

- రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలోని పరేడ్ మైదానంలో జైలు ఉప పర్యవేక్షణాధికారి ఎం.రాజ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విధుల్లో విశిష్ట సేవలందించిన సిబ్బందికి పురస్కారాలు అందజేశారు. ఖైదీల సాంస్కృతిక కార్యక్రమాలు, కళాత్మక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
- జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ డి.నరసింహ కిశోర్ జాతీయ జెండాను ఎగుర వేశారు. స్వాతంత్ర సాధనకు అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు.
- ఆర్ట్స్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. క్యాంపస్‌లోని అంబేద్కర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మహాత్మాగాంధీ, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- ధవళేశ్వరంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాలను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ టి.గణేష్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- గోదావరి ఎలక్ట్రికల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక విక్రమ హాల్‌లో వేడుకలు జరిపారు. ఎలక్ట్రికల్ వర్కర్స్‌లో పేద వారికి నెలకు సరిపడే కిరాణా సరకులు, పది కేజీల బియ్యం పంపిణీ చేశారు.
- నన్నయ్య సంచార భవన్ లో జరిగిన కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు జాతీయ జెండాను ఎగుర వేశారు.
- పేపర్ మిల్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో దాసు, కాస్సే రాజేష్ నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పేపర్ మిల్లు సంఘ సీనియర్ నాయకులు బయ్యా జోషి పాల్గొన్నారు.
- దేవీచౌక్ సెంటర్‌లో దేవీచౌక్ వర్తకుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివరామ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.
- అశోక థియేటర్ వద్ద వైఎస్సార్ సీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, మాజీ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

ముస్లిం యువత ఆధ్వర్యంలో..



ఆజాద్ చౌక్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ముస్లిం యువత

సీటీఆర్ఐ: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆజాద్ చౌక్‌లో ముస్లిం యువత ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారతీయులందరం ఒక్కటేనని, మతాలు, కులాలు దేశభక్తికి అడ్డురావని, భారతమాతకి జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ముస్లిం యువత పాల్గొన్నారు.



జేగురుపాడులో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న సర్పంచ్ స్టాలిన్ తదితరులు



దుళ్లలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



యోగాసనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



వై.శ్రీనివాస్ (డిప్యూటీ డైరెక్టర్), పి.వీణాదేవి (ఇన్‌చార్జి డిస్ట్రిక్స్‌ఆఫీసర్ ఈఐఎస్‌డబ్ల్యూఎస్), డీవీ ప్రసాద్ (లీడ్‌బ్యాంక్ మేనేజర్), డాక్టర్ కేసీహెచ్ రమేష్ (జిల్లా ఆయుష్ అధికారి), డాక్టర్ ఎం.పద్మ (డీసీహెచ్ఎస్), డాక్టర్ ప్రియాంక (ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్), డాక్టర్ లక్ష్మీసూర్యప్రభ (ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్), ఎంవీ రమణ (మెప్మా పీడీ), అప్పలకొండ (జిల్లా ప్రణాళికాధికారి), మల్లికార్జునరావు (జిల్లా హార్టికల్చరల్ అధికారి), ఏ.దుర్గేష్ (ఏపీఎంఐపీ పీడీ), సునీల్ వినయ్ (అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ ట్రేడ్ ఏడీ), ఎస్‌వీవీఎస్ మూర్తి (డీఆర్‌డీఏ పీడీ), ఏ.నాగ మహేశ్వరరావు (డ్వామా పీడీ), పి.శాంతామణి (జిల్లా గ్రామపంచాయతీ అధికారి), వాణికుమారి (అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్, బొమ్మూరు), రాంబాబు (హుకుంపేట సొసైటీ సీఈవో) , రమేష్ (ఎంపీడీవో కడియం)

సేవలకు పురస్కారం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాతో పాటు రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాలకు చెందిన పలువురు అధికారులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి పురస్కారాలకు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు



విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ గంగాభవాని, సూరిబాబు దంపతులు

రంగంపేట: దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ గండి వెంకటేశ్వరరావు అన్నారు. పాత వీరంపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి చెందిన యేసులంక సుబ్బారావు గ్రామాభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. ఆయన పేరుతో యేసులంక సుబ్బారావు ముత్యాలమ్మ అనే ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు రూ.10 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు, మెమెంటోలను గ్రామ సర్పంచ్ యేసులంక గంగాభవాని, సూరిబాబు దంపతులు అందజేశారు. అలాగే 500 పైన మార్కులు సాధించిన మరో ఏడుగురు విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దుర్గ, పాఠశాల మాజీ చైర్మన్ పెనుమాక వెంకన్నబాబు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేశవభట్ల ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం



పేదలకు వస్తువులు అందజేస్తున్న కేశవభట్ల శ్రీనివాసరావు, ఎస్ఎం రంగనాథ్

రాజమహేంద్రవరం సిటీ: పేదలకు, అవసరార్థులకు కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శప్రాయమని రాజమహేంద్రవరం ప్రధాన రైల్వే స్టేషన్ మేనేజర్ రంగనాథ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రైల్వేస్టేషన్‌లో కేశవభట్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలు, రైల్వేలో సఫాయివాలాలు, రైల్వే పోర్టర్లు, చిరు ఉద్యోగులకు దుప్పట్లు, మిల్టన్ వాటర్ బాటిళ్లు అందజేశారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కేశవభట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్లుగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో పేదలకు అవసరమైన వస్తువులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, రైల్వే చీఫ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ సుంకర చంద్రమౌళి, రైల్వే సీసీఐ కల్యాణ్, ఆర్పీఎఫ్ ఎస్సై విశ్వనాథ్, చీఫ్ రిజర్వేషన్ సూపర్ వైజర్ శ్రీనివాసరావు, రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రటరీ ధర్మాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.